## స్టాఫ్‌నర్స్‌లకు సౌకర్యాలు కల్పించాలి



2

www.ninadam.co.in

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

బుధవారం 31 జనవరి 2024 | తెలంగాణ ప్రాంతీయం | పేజీలు : 08

# సమిష్టి కృషితో..

# అభివృద్ధి సాధిద్దాం

### స్థల దాతల సహకారం వెలకట్టలేనిది...

### ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ లక్ష్యం...

### వైరా శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్...



**కారేపల్లి, జనవరి 30 (నినాదం న్యూస్):** గ్రామపంచాయతీల అభివృద్ధి కోసం రాజకీయాలకతీతంగా సమిష్టి కృషితో పని చేద్దామని వైరా శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ అన్నారు. సింగరేణి మండల పరిధిలోని భజ్యా తండా గ్రామపంచాయతీ కార్యాలయం 20 లక్షలు, పాత కమలాపురం గ్రామపంచాయతీ కార్యాలయం 20 లక్షల వ్యయంతో నూతన గ్రామ పంచాయతీ భవనాలను నిర్మాణం పూర్తి చేసుకోగా వైరా ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ లక్ష్యంగా పనిచేస్తుందన్నారు. పంచాయతీలలో ప్రధాన సమస్యలను సమన్వయంతో పరిష్కరించే దిశగా పనిచేస్తున్నామన్నారు. పంచాయతీ కార్యాలయాల నిర్మాణాలకు స్థలాలను దానంగా ఇచ్చిన వ్యక్తులు చిరకాలం ప్రజల మదిలో ఉంటారన్నారు. ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను వంద రోజుల్లో ప్రారంభిస్తామని తెలిపారు. ఇప్పటికే రెండు గ్యారెంటీలు అమలవుతున్నాయని, మరో రెండు ఫిబ్రవరి నెలలో ప్రారంభించనున్నట్లు తెలిపారు. అన్ని వర్గాల సంక్షేమమే ప్రధాన ఏజెండాగా ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో భజ్యా తండా గ్రామ సర్పంచ్ బానోతు సంధ్య రాందాస్ నాయక్, పాత కమలాపురం గ్రామ సర్పంచ్ పద్మ మంగ్యా నాయక్, ఎంపీడీవో చంద్రశేఖర్, ఆర్ ఐ నరసింహారావు, కారేపల్లి సిఐ తిరుపతి రెడ్డి, ఎస్ఐ పి రామారావు, సింగరేణి ఎంపీపీ మాలోత్ శకుంతల, జడ్పిటిసి వాంకుడోత్ జగన్ నాయక్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తలారి చంద్రప్రకాష్, రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల, జిల్లా నాయకులు ఇమ్మడి తిరుపతిరావు, మేదర వీర ప్రతాప్ టోనీ, మల్లెల నాగేశ్వరరావు, వాంకుడోత్ గోపాల్ నాయక్, సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు, బానోతు రామ్మూర్తి, సంత చైర్మన్ అడ్డగోడ ఐలయ్య,డాక్టర్ శ్రీనివాస్, వినోద్ నాయక్, బానోత్ హిరాలాల్, బీముడు, హేమ్లా, పాల్గొన్నారు.

# ఫిబ్రవరి 8న తుది ఓటరు జాబితా

### అర్హులందరూ ఓటరు జాబితాలో ఉండాలి

### రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలి

### జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి



**సంగారెడ్డి ప్రతినిధి జనవరి 30 (నినాదం న్యూస్ )** ఫిబ్రవరి 8న తుది ఓటరు జాబితా విడుదలవుతుందని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ వల్లూరి కాంతి తెలిపారు. మంగళవారం పటాన్ చేరు తహశీల్దారు కార్యాలయాన్ని సందర్శించి ఫారం -6 ,

మిగతా2లో

### పదవ తరగతి విద్యార్థులు రాష్ట్రస్థాయిలో

# ఉత్తమ ఫలితాలు సాధించాలి

### సాలార్ మిల్లర్ ఫౌండేషన్ స్టడీ మెటీరియల్ పంపిణీ

### కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్ మోహియోద్దీన్

సంగారెడ్డి ప్రతినిధి, జనవరి 30 (నినాదం న్యూస్): వచ్చే వార్షిక పరీక్షల్లో పదవ తరగతి విద్యార్థులు జిల్లా స్థాయిలోనే కాకుండా రాష్ట్రస్థాయిలో ఉత్తమ ఫలితాలు సాధించే దిశగా కృషి చేయాలని హైదరాబాదులోని కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్ మోహియోద్దీన్ విద్యార్థులకు సూచించారు. మంగళవారం కోహిర్ మండలంలోని

మిగతా2లో



## పదవ తరగతి విద్యార్థులు రాష్ట్రస్థాయిలో ఉత్తమ ఫలితాలు సాధించాలి

(మొదటిపేజీ తరువాయి..)

దిగ్వాల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సాలార్ మిల్లర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు ఎమ్మెల్యే చేతుల మీదుగా స్టడీ మెటీరియల్ అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కౌసర్ మోహియొద్దీన్ మాట్లాడుతూ రాబోయే వార్షిక పరీక్షలు పదవ తరగతి విద్యార్థులు ఉపాధ్యాయుల సూచనల మేరకు బాగా చదువుకొని మండల స్థాయిలోనే కాకుండా జిల్లా, రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ఫలితాలు సాధించి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థులకు అందజేసిన స్టడీ మెటీరియల్ పబ్లిక్ పరీక్షల్లో ఉత్తమ మార్కులు సాధించడానికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు పి. సురేష్ ,మహమ్మద్ వాజిద్, గ్రామ అధ్యక్షులు ఎంఐఎం ,ఉపాధ్యాయులు ఎం .మహేశ్వర్, డి. శివకుమార్, కే .ఆనంద్, ఎం.డి. బద్రుద్దీన్, ఎం.డి. ఇలియాస్ అహ్మద్, మహమ్మద్ షకీల్, అహ్మద్ హసీముద్దీన్, వికార్ పాల్గొన్నారు.

## ఫిబ్రవరి 8న తుది ఓటరు జాబితా

(మొదటిపేజీ తరువాయి..)

ఫారం -7, ఫారం -8 ల ప్రాసెస్ ప్రక్రియ, డిస్ పోజల్స్ తీరు తెన్నులు, ఫైళ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా పఠాన్ చెరు నియోజక వర్గ స్థాయి పొలిటికల్ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఫిబ్రవరి 8 న తుది ఓ ట రు జాబితా వెలువడు తుందన్నారు. ప్రతి వారం పొలిటికల్ పార్టీల సమావేశం జరుగుతుందా? అప్పటి వరకు జరిగిన సమాచారాన్ని అందిస్తున్నా రా? ఏవైనా సమస్యలున్నా యా? మీరు పరిశీలించినవి ఏవైనా ఉన్నాయా అంటూ వారిని ఆరా తీశారు. బిఎల్ఓల విషయమై క్షేత్ర పరిధిలో సమస్య ఉంటే తమ దృష్టికి తీసుకు వస్తే పరిష్కరిస్తామని తెలిపారు. చనిపోయిన వారిని,డూప్లికేట్ ఓ ట ర్ల తొలగింపు ఆయా నిబంధనల మేరకు చేస్తున్నామని వారికి తెలిపారు. రాజకీయ పార్టీల వారు తమ బిఎల్ఏల జాబితాను అందించాలని సూచించారు. అనంతరం ఫారం 6,7,8 లకు సంబంధించిన ఫైళ్లను కలెక్టర్ పరిశీలించారు. మరణించిన ఓటర్లను తొలగించే విషయంలో జాగ్రత్తగా పూర్తి ఆధారాలు, రుజువులు సేకరించి తొలగించాలని, అదేవిధంగా ఫారం -6 ఓటర్ నమోదుకు సంబంధించి చిరునామా అడ్రస్ ప్రూఫ్, బి ఎల్ ఓ రిపోర్ట్ ఆధారంగా అప్రూవ్ చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఎలాంటి పొరపాట్లకు తావియ్యరాదన్నారు. పొలిటికల్ పార్టీల ప్రతినిధుల సమావేశం అనంతరం తాసిల్దార్ కార్యాలయంలో జరుగుతున్న రిజిస్ట్రేషన్లను పరిశీలించారు. రికార్డు గదిని కలియ తిరిగి క్షుణ్ణంగా పరిశీలించారు. ఓటరు జాబితా సవరణ కార్యక్రమంలో స్పష్టమైన తప్పులు లేని ఓ ట రు జాబితాను రూపొందించడానికి రాజకీయ పార్టీల ప్రతినిధులు తమ పూర్తి సహకారాన్ని అందించాలన్నారు. కార్యక్రమంలో ఈ ఆర్వో దేవుజా, తహసిల్దార్లు, డిప్యూటీ తహసిల్దారులు, అమీన్పూర్, బొల్లారం మున్సిపాలిటీల మేనేజర్లు, పొలిటికల్ పార్టీల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎంపీపీ కుటుంబ సభ్యులకు పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే



**నిజాంపేట్, జనవరి 30 ( నినాదం న్యూస్)**

నిజాంపేట్ మండల కేంద్రానికి చెందిన కాలేరు బాల కిషన్ మాజీ ఎంపీపీ అనారోగ్యంతో మృతి చెందడంతో మాజీ ఎమ్మెల్యే మహా రెడ్డి భూపాల్ రెడ్డి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట జడ్పిటిసి రవీందర్ నాయక్, గ్రామ సర్పంచ్ జగదీశ్వర్ చారి, వైస్ ఎంపీపీ సాయి రెడ్డి, ఉప సర్పంచ్ రాంచందర్ రావు, కల్హార్ నర్సింహా రెడ్డి,వార్డ్ సభ్యులు రజాక్, నర్సింలు, బారసా యువత అధ్యక్షులు అంజ గౌడ్, కుర్మ సంఘం అధ్యక్షుడు నర్సింలు, గ్రామస్తులు మక్బూల్, రాజు ,బాలకిషన్,రాంచందర్ తాండా సర్పంచ్ మున్య నాయక్, మోదుల కుంట తాండా సర్పంచ్ గోవింద్ తదితరులు పాల్గొన్నారు.

# శిశు సంక్షేమ శాఖ ఉన్నతమైంది





- వెంకట్యా తండాలో అంగన్వాడీ భవనం ప్రారంభం...
- ఎమ్మెల్యేను సన్మానించిన ఐసిడిఎస్ సిబ్బంది...
- నేటి బాలలే.. రేపటి భావితరాల పౌరులు...
- వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్...

**కారేపల్లి, జనవరి 30 (నినాదం న్యూస్):** మహిళలు, చిన్నారుల ఆరోగ్యం, వారిని అభివృద్ధి చేయడంలో స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఉన్నతమైందని వైరా నియోజకవర్గ ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ అన్నారు. కారేపల్లి మండల పరిధిలో మీట్యా తండాకు చెందిన నూతన అంగన్వాడి భవనాన్ని వెంకట్యా తండాలో నిర్మించడంతో మంగళవారం ఎమ్మెల్యే ప్రారంభించారు. చిన్నారులు, గర్భిణీలకు అందిస్తున్న పౌష్ఠాంశాలు, పోషకాహారాలను సిడిపిఓ దయామని, సూపర్వైజర్ రమాదేవి ఎమ్మెల్యేకు వివరించారు. ఐసిడిఎస్ ఆధ్వర్యంలో అందుతున్న సేవలను ఎమ్మెల్యే రాందాస్ నాయక్ కొనియాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడుతూ.. నిత్యం కేంద్రానికి వచ్చే వారికి అన్ని రకాల వసతులు సమకూర్చాలని సూచించారు. సమస్యలు ఏమున్నా తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటారని హామీ ఇచ్చారు. అనంతరం ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ను ఐసిడిఎస్ సిబ్బంది శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మాలోతు శకుంతల కిశోర్, జెడ్పిటిసి వాంకుడోత్ జగన్ నాయక్,ఎంపిటిసి భుక్య సోని జామ్లా, స్థానిక సర్పంచ్ బానోతు భుల్లి దేవ్లా నాయక్, సిడిపిఓ దయామణి, సూపర్వైజర్లు రమాదేవి, వెంకటమ్మ, రోహిణి, అంగన్వాడి ఉపాధ్యాయులు శాంతి,అన్నమ్మ, విజయ కుమారి, సరస్వతి, బేబి, కుమారి, సుజాత, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తలారి చంద్రప్రకాష్, కాంగ్రెస్ మహిళా విభాగ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల, గోపాల్ నాయక్, టోనీ, వినోద్, హీరలాల్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు..

# స్టాఫ్‌నర్స్‌లకు సౌకర్యాలు కల్పించాలి

- జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జనవరి 30 (నినాదం న్యూస్):** స్టాఫ్ నర్సుల నియామకాల పత్రాలను అందుకునేందుకు వెళుతున్న ఉద్యోగులకు భోజన, వసతి, రవాణా సౌకర్యాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం స్టాఫ్ నర్స్ లకు ఎస్.టి, ఎస్.సి, వసతి గృహాలలో భోజన వసతి రవాణా సౌకర్యాలపై కలెక్టర్ సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 93 మంది స్టాఫ్ నర్సులు ఎంపికైనందున నియామక పత్రాలను అందుకునేందుకు వివిధ ప్రాంతాల నుండి వస్తున్నందున వారికి కావలసిన భోజన వసతి రవాణా వంటి సౌకర్యాలు కల్పించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. బుధవారం ఉదయం హైదరాబాద్ వెళ్లేందుకు 50 సీట్ల సామర్థ్యం కలిగిన రెండు బస్సులను ఏర్పాటు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా స్టాఫ్ నర్స్ నియామకాలకు ఎంపికైన ఉద్యోగులు నియామక పత్రాలు అందుకుంటున్న సందర్భంగా సంబంధిత ఉద్యోగులకు సౌకర్యాలు సమకూరుస్తున్నామన్నారు. ఈ సందర్శనలో అదనపు కలెక్టర్లు లెనిన్ వత్సల్ టొప్పో, డేవిడ్, మహబూబాబాద్ ఆర్డిఓ అలివేలు, వైద్య శాఖ అధికారి అంబరీష, ఉద్యాన వన శాఖ అధికారి సూర్యనారాయణ, డిప్యూటీ సీఈఓ నర్మద, కలెక్టరేట్ ఏవో వెంకటరమణ, డిడి సోషల్ వెల్ఫేర్ ఎర్రయ్య తదితరులు పాల్గొన్నారు.



## వంగర హాస్పిటల్‌లో లెప్రసి అవగాహన



**భీమదేవరపల్లి జనవరి 30 (నినాదం న్యూస్):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని వంగర ఉన్నతశ్రేణి ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య అధికారి డాక్టర్ శ్రీనాథ్ ఆధ్వర్యంలో లెప్రసీ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్య అధికారి మాట్లాడుతూ వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో జనవరి 30 నుండి ఫిబ్రవరి 13 వరకు అవగాహన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని అన్నారు. ఈ సందర్భంగా వైద్య సిబ్బందిచే లెప్రసీ ప్రేయర్ చేయించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రుబీనా, డాక్టర్ రెహమాన్, కే ఎల్ ఎన్ ఎం స్వామి, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ దరఖాస్తులను పరిష్కరించాలి



**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జనవరి 30 (నినాదం న్యూస్):** ఓటర్ జాబితా పెండింగ్ దరఖాస్తులను తక్షణం పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం సమీకృత జిల్లా అధికారుల భవన సముదాయంలోని కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్లో ఓటర్ల జాబితా రూపకల్పనలో భాగంగా పెండింగ్ దరఖాస్తులను సంబంధిత రెవెన్యూ అధికారులతో కలెక్టర్ గూగుల్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఫారం-6,7,8ల క్రింద స్వీకరించిన దరఖాస్తులను తక్షణం పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈనెలాఖరులోగా పెండింగ్ దరఖాస్తులన్నీ పూర్తి కావాలని స్పెషల్ డ్రైవ్ చేపట్టాలన్నారు. కేసముద్రం, గూడూరు, నెల్లికుదురు, మహబూబాబాద్ లో ఎక్కువగా దరఖాస్తులు పెండింగ్ ఉన్నందున మహబూబాబాద్ ఆర్డిఓను తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆన్లైన్ రిపోర్ట్స్ ఎప్పటికప్పుడు అందజేయాలని అధికారులకు సూచించారు. అదేవిధంగా ఎమ్మెల్సీ ఓటు హక్కు కొరకు చేసుకున్న దరఖాస్తులను కూడా పరిష్కరించాలని అన్నారు. ఈ సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్ డేవిడ్, ఎన్నికల విభాగం అధికారులు తహసిల్దార్ మాధవి, సిబ్బంది రంజిత్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# ఆధ్యాత్మికతను అలవర్చుకోవాలి

**మహేశ్వరం, జనవరి 30( నినాదం న్యూస్):** నేటి ఆధునిక ప్రపంచంలోదూరాలోచనలకు దూరంగా జీవితంలో ఆధ్యాత్మికతను అలవమ్చుకొని భగవంతునికి చేరువ కావాలని సీనియర్ నాయకులు రమేష్, వినోద్ నాయక్ అన్నారు. మంగళవారం గాన్ గట్టు బాలాజీ విరాళం, శ్రీ వెంకటేశ్వర స్వామి ఆంజనేయులు స్వామి ఆలయానికి 16 క్వింటల సికులను అందజేశారు. స్వామి వారి ఆశీర్వాదంతో దిన దిన అభివృద్ధి చెందాలని హాతిరామహారాజ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నేటి సమాజంలో ఆధ్యాత్మికతకు చేరువ కావలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఆలయ అభివృద్ధి భగవంతుడికి భక్తులకు చేరువ చేయడానికి భక్తి పరమైన కార్యక్రమాలతో పాటు ప్రత్యేక పూజలు నిర్వహించేందుకు సహకారాలు అందజేయడం గొప్ప విషయమన్నారు. ఇలాంటి కార్యక్రమంలో ప్రజలందరూ భక్తిని అలవర్చుకొని ప్రశాంతమైన జీవితాన్ని గడిపేందుకు ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక భక్తులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా మహాత్మా గాంధీ వర్ధంతి

**మహేశ్వరం, జనవరి 30 (నినాదం న్యూస్)**
మహాత్మా గాంధి 76వ వర్ధంతి సందర్భంగా పాతనగరంలోని గౌలిపురా గాంధీ విగ్రహం వద్ద మిత్ర యువజన సంఘం ప్రధాన కార్యదర్శి ఎస్.పి.క్రాంతి కుమార్ అధ్వర్యంలో పాఠశాల విద్యార్థులతో కలిసి గాంధీకి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా క్రాంతి కుమార్ మాట్లాడుతూ సత్యం, అహింస మార్గంలో నడుస్తూ, దేశ స్వాతంత్ర ఉద్యమని నడిపించిన గాంధీజీ సూక్తులు నేటి యవతకు ఆదర్శం అని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం సంయుక్త కార్యదర్శి బి.కొటేష్, సభ్యులు సాయి షిండే, జి.భాను ప్రకాష్, హరికృష్ణ, తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులకు డిక్షనరీల పంపిణీ

**సంగారెడ్డి ప్రతినిధి, జనవరి 30 (నినాదం న్యూస్ )**
కోహిర్ మండలంలోని దిగ్వల్ ఉన్నత పాఠశాలలో విశ్రాంతి ఉద్యోగులు విద్యార్థులకు డిక్షనరీల పంపిణీ చేశారు. దాతలు అంజయ్య మాజీ విద్యుత్ శాఖలో అసిస్టెంట్ ఇంజనీర్, వెంకటేశ్వర్లు రిటైర్డ్ సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్ విద్యుత్ శాఖ, విప్లవ రెడ్డి రిటైర్డ్ మెడికల్ ఆఫీసర్, శ్రీ సుదర్శన్ భండారి రంజోల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు, రాబర్ట్ లింకన్ ల చేతుల మీదుగా 9వ తరగతి విద్యార్థులకు ఉపయోగార్థం" ఇంగ్లీష్ –తెలుగు" డిక్షనరీలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు చదువును నిర్లక్ష్యం చేయకూడదని, బాగా కష్టపడి ఇష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు వారి ఉన్నత చదువుల కోసం తన వంతు పూర్తి సహాయ సహకారాలను అందిస్తామని తెలిపారు. సామాజిక సేవా కార్యకర్త సుధీర్ భండారి విద్యార్థులు కూర్చోవడానికి పాఠశాలకు 10 కార్పెట్లను ఇస్తానని హామీ ఇచ్చారు. పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు సురేష్ సార్ మాట్లాడుతూ డిక్షనరీలు విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని వాటిని విద్యార్థులు ఉపయోగించుకొని సూచించారు.విద్యార్థులకు సహకరించిన దాతలకుపాఠశాల బృందంకృతజ్ఞతలు తెలియజేశారు.ఈ




కార్యక్రమంలో ఉపాధ్యాయులు శివ కుమార్ ,ఎం. మహేశ్వర్, బి .జయరాజు, డి. రవీందర్ , కే .భార్గవి, మమత , అహ్మద్ హసీహుద్దీన్ వికార్ , శ్రీనివాస్, డాక్టర్ కే. వసంత రాజు, ఎం.డి. భద్రుద్దీన్, బి. లలిత ,విజయలక్ష్మి , కల్పన పాల్గొన్నారు.

# అమరుల త్యాగాలను స్మరించుకోవాలి

## ● జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జనవరి 30 (నినాదం న్యూస్):** భావితరాలు అమరుల త్యాగాలను స్మరించుకోవాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ కోరారు. స్వాతంత్ర్య సంగ్రామంలో భారతదేశం కోసం ప్రాణాలర్పించిన పూజ్యనీయులు బాపూజీ మహాత్మా గాంధీ వర్ధంతిని పురస్కరించుకొని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ మంగళవారం సమీకృత జిల్లా అధికారుల భవన సముదాయం సమావేశం మందిరంలో అమరవీరుల స్మృత్యర్థం కార్యక్రమాన్ని నిర్వహించారు. అమరులైన ఎందరో మహానుభావుల, అమరవీరుల స్మృత్యర్థం ప్రతి సంవత్సరం జనవరి 30న అమరవీరుల స్మృత్యర్థ దినోత్సం సందర్భంగా కలెక్టర్ అధికారులతో కలిసి 2 నిమిషాలు మౌనం పాటించి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, భారత స్వతంత్ర పోరాటంలో ఎందరో మహనీయులు తమ



ప్రాణాలను పణంగా పెట్టి అమరులై త్యాగధనులుగా నిలిచారన్నారు. వారి త్యాగాలను స్మరిస్తూ భావి తరాలకు తెలియజేయడం మన భాధ్యత అన్నారు. మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా అమరులను స్మరిస్తూ రెండు నిమిషాలు మౌనం పాటించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు లెనిన్ వత్సవ్ టొప్పో, డేవిడ్, ఏఓ వెంకటరమణ, కలెక్టరేట్ సిబ్బంది, జిల్లా అధికారులు వారి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## గొప్ప నాయకుడు మహాత్మా గాంధీ

### ● హైదరాబాద్ సౌత్ జిల్లా డివైఎఫ్ఐ ప్రధాన కార్యదర్శి కృష్ణ నాయక్

**మహేశ్వరం, జనవరి 30 (నినాదం న్యూస్):** సత్యాగ్రహమే ఆయుధంగా అహింస మార్గంలో పోరాడి యావత్ భారత జాతికి స్వేచ్ఛ స్వాతంత్ర్యాలు అందించిన గొప్ప నాయకుడు మహాత్మా గాంధీ అని కృష్ణ అన్నారు. డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ వర్ధంతి వేడుకలను చాంద్రాయణగుట్ట మహాత్మా గాంధీ విగ్రహం వద్ద ఘనంగా వర్ధంతి వేడుకలు నిర్వహించారు. అనంతరం మహాత్మా గాంధీ విగ్రహాన్ని పూలమాలవేసి డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కృష్ణ నాయక్ మాట్లాడుతూ .. రాష్ట్రవ్యాప్తంగా వర్ధంతి వేడుకలు నిర్వహించామని వారు అన్నారు. కొన్ని మతోన్మాద శక్తులు రాజ్యాంగ పీఠికను కాలరాయడానికి ప్రయత్నిస్తున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. స్వతంత్ర ఉద్యమంలో పాల్గొనని వారు రాజ్యాంగ హక్కులను కాలరాయడానికి ప్రయత్నిస్తూ మతోన్మాద శక్తులను రెచ్చగొట్టి మత విద్వేషాలను రెచ్చగొడుతున్న వారిని దేశంలో యువత ముక్తకంఠంతో ఖండించాలని వారు పిలుపునిచ్చారు. స్వాతంత్రం వచ్చిన రోజు దేశంలో ప్రతి పౌరునికి స్వేచ్ఛ సమానత్వం వచ్చిందని వారు అన్నారు. స్వతంత్ర ఉద్యమంలో పాల్గొన్న అమరుల స్ఫూర్తితో మతసామరస్యాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతి యువతపై ఉందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా శ్రీను, రాజేష్ సురేష్ కిషన్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## వాడవాడలా మహాత్మాగాంధీ వర్ధంతి



**అల్వాల్, జనవరి 30 (నినాదం న్యూస్):** అల్వాల్ సర్కిల్ పరిధిలోమహాత్మా గాంధీ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అల్వాల్ కాంగ్రెస్ వాదులు. మచ్చ బొల్లారం డివిజన్ మహాత్మా గాంధీ నగర్ లోని ఆయన విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు, కార్పొరేటర్ రాజ్ జితేంద్రనాథ్ తోపాటు సీనియర్ నాయకులు నిమ్మ అశోక్ రెడ్డి, రాజసింహారెడ్డి, ,బొబ్బిలి సురేందర్ రెడ్డి, కొండల్ రెడ్డి, నాగేశ్వరరావు, ఎస్ కే అప్సర్, కృష్ణ గౌడ్ , శ్రీశైలం యాదవ్, శ్రీనివాస్ గౌడ్ ,సంతోష్ రెడ్డి, పుట్నాల కృష్ణ, షేక్ గౌస్, అక్రమ్ పాష, శకుంతల నాయుడు, రమాదేవి పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు.

## తలకొండపల్లి నూతన ఎస్సైగా శ్రీకాంత్



**మహేశ్వరం, జనవరి 30(నినాదం న్యూస్)**
రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల నూతన ఎస్సైగా ఎ.శ్రీకాంత్ బాధ్యతలు స్వీకరించనున్నారు. తలకొండపల్లిలో ఇటీవల విధులు నిర్వహించిన ఎస్సై సిఎచ్ శ్రీను అత్తాపూర్ బదిలీపై వెళ్లారు. జగద్గిరిగుట్టలో సెక్టార్ 3 ఎస్సైగా బాధ్యతలు నిర్వహించిన ఎ. శ్రీకాంత్ తలకొండపల్లి మండలానికి బదిలీపై రానున్నారు. రేపు బుధవారం తలకొండపల్లి నూతన ఎస్సైగా ఎ.శ్రీకాంత్ బాధ్యతలు స్వీకరించనున్నారు.



## మహాత్మా గాంధీ వర్ధంతి వేడుక

**అల్వాల్, జనవరి 30 (నినాదం న్యూస్):** ప్రతిఒక్కరూ మహాత్మా గాంధీ ఆశయ సాధనకు కృషి చేద్దామని అల్వాల్ కార్పొరేటర్ విజయశాంతి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా మహాత్మా గాంధీ ఫోటోకు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రాపర్తి చంద్రశేఖర్, మల్లేష్ గౌడ్, వియన్ రాజు, జామ మహేందర్, సంజీవరెడ్డి పాల్గొన్నారు.

## ఘనంగా మహాత్మా గాంధీ వర్ధంతి



**అల్వాల్, జనవరి 30 (నినాదం న్యూస్) :** వెంకటాపురం డివిజన్ భూదేవి నగర్ టిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మహాత్మా గాంధీ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్పొరేటర్ సబిత అనిల్ కిషోర్ మహాత్మా గాంధీ ఫోటోకు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు అనిల్ కిషోర్, ప్రభాకర్, విజయ శేఖర్, మోసిన్, ఈశ్వర్ గౌడ్, ఫయాజ్, తేజ్ బాయ్, షరీఫ్, జామ, రాజేష్ మల్లేష్ ,రాజు, లింగం ,ప్రకాష్ గౌడ్ మైవన్ కల్పన, రమ, పాల్గొన్నారు.

## అక్రమ సిగరేట్ల వ్యాపారంపై పోలీసుల దాడులు

● 236 సిగరెట్ ప్యాకెట్లు సీజ్..



**సంగారెడ్డి ప్రతినిధి, జనవరి 30 (నినాదం న్యూస్ )**

ప్రభుత్వం నిషేధించి, అనుమతులు లేనిసిగరెట్లు అమ్ముతున్న వ్యాపారిపై టాస్క్ ఫోర్స్ దాడి చేశారు. జహీరాబాద్ పట్టణంలోని శాంతినగర్ కాలనీలోని మహ్మద్ ఖదీర్ "టేస్ట్ చెలియా కిరణం షాపు" నందు ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా ప్రభుత్వ నిషేధిత, ప్రభుత్వ అనుమతులు లేని సిగరెట్లను అమ్ముతూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతు అక్రమ సిగరేట్లను అమ్ముతున్నాడని సమాచారం మేరకు దాడి చేయడం జరిగిందని పోలీసులు తెలిపారు.దాడిలో వివిధ రకాల సిగరెట్లు బాక్స్ లు 236 స్వాధీనపరుచుకొని, నిందితులతో సహ స్వాధీనపరుచుకున్న సొత్తును తదుపరి విచారణ నిమిత్తం జహీరాబాద్ పట్టణ పోలీసు స్టేషన్‌కు తరలించినట్లు పోలీసులు తెలిపారు.

# జిల్లా కలెక్టరేట్ కార్యకలాపాలు సజావుగా సాగేందుకు కట్టుదిట్టమైన చర్యలు

● అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు



**కాటారం, జనవరి 30 నినాదం న్యూస్ :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టరేట్ కార్యకలాపాలు సజావుగా సాగేందుకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నామని అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు సమీకృత జిల్లా కలెక్టరేట్ నిర్వహణ పై జిల్లా అధికారులతో కూడిన 7 కమిటీలను ఏర్పాటు చేశారు. అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సమీకృత జిల్లా కలెక్టరేట్ ను అక్టోబర్ 9, 2023 నాడు ప్రారంభించుకున్నామని అనంతరం జిల్లా లోని వివిధ ప్రభుత్వ శాఖలు సమీకృత జిల్లా కలెక్టరేట్ కు షిఫ్ట్ కావడం జరిగిందని అన్నారు. జిల్లా కలెక్టరేట్ పరిసరాలను పరిశుభ్రంగా పచ్చదనంతో నిర్వహించేందుకు, సమగ్రత జిల్లా కలెక్టరేట్ వివిధ శాఖల కార్యకలాపాలు సజావుగా కొనసాగేందుకు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు 7 కమిటీలను ఏర్పాటు చేస్తున్నట్లు అదనపు కలెక్టర్ తెలిపారు. జిల్లా పంచాయతీ అధికారి, జిల్లా మత్స్య శాఖ అధికారి , జిల్లా ప్రజా పరిషత్ సీఈఓ లతో పారిశుధ్య కమిటీ, జిల్లా హార్టికల్చర్, సెరికల్చర్ అధికారి, డి.ఆర్.డి.ఓ, జిల్లా వ్యవసాయ అధికారి లతో గ్రీనరీ కమిటీ, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) , కలెక్టరేట్ పరిపాలన అధికారి, ఈడిఎం లతో హాజరు కమిటీ, జిల్లా ఆర్ %ఁ%బీ ఇంజనీర్, ఈ.ఈ మిషన్ భగీరథ ఇంట్రా తో నీటి సరఫరా కమిటీలను ఏర్పాటు చేశామని అదనపు కలెక్టర్ తెలిపారు. అదే విధంగా ముఖ్య ప్రణాళిక అధికారి, జిల్లా బీసీ అభివృద్ధి అధికారి, జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారి, జిల్లా సంక్షేమ అధికారులతో ఉద్యోగుల సంక్షేమ కమిటీ, ఎన్.పి.డి.సి.ఎల్ ఎస్.ఈ, ఆర్ %ఁ%బీ డీ.ఈ.ఈ ఈడీ ఎస్సీ కార్పొరేషన్, జిల్లా పిఆర్ ఇంజనీర్ లతో విద్యుత్ కమిటీ, ఈడీఎం, ఎన్ఐసిఇ శ్రీకర్, హెచ్.హెచ్.పి రమేష్, టిఎస్ డబ్ల్యు.ఏ.ఎన్ క్రాంతి లతో ఐటీ కమిటీ సైతం ఏర్పాటు చేశామని అదనపు కలెక్టర్ పేర్కొన్నారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ ప్రజావుగా ఇబ్బందులు లేకుండా నిర్వహించేందుకు 7 కమిటీలు సంబందిత సమస్యలు వచ్చినప్పుడు వెంటనే స్పందించి వాటిని పరిష్కరించి, సమీకృతదేళ్ల కలెక్టరేట్ నిర్వహణలో ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో సంబంధిత కమిటీ అధికారులు పాల్గొన్నారు.

# మహబూబాబాద్ జిల్లా అర్చక సమాఖ్య అధ్యక్షులుగా కృష్ణమాచార్యులు

**కేసముద్రం జనవరి 30 (నినాదం న్యూస్):** ఇనుగుర్తి మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయం అర్చకులు టి కృష్ణమాచార్యులను వరుసగా మూడవసారి మహబూబాబాద్ జిల్లా అర్చక సమాఖ్య అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలంగాణ రాష్ట్ర అర్చక సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రసాద్ శర్మ తెలిపారు. మహబూబాద్ జిల్లా మరిపెడ మండల కేంద్రంలో నిర్వహించినటువంటి మహబూబాద్ జిల్లా అర్చక సమాఖ్య జిల్లా అధ్యక్ష ఎన్నికల సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రసాద్ శర్మ ఆధ్వర్యంలో ఎన్నికలు నిర్వహించగా, రాష్ట్ర కమిటీ తో పాటు, మహబూబాబాద్ జిల్లాలోని అన్ని దేవాలయాల అర్చకులు పాల్గొనగా



ఇనుగుర్తి మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయం అర్చకులు టి.కృష్ణమాచార్యులను జిల్లా అధ్యక్షులుగా వరుసగా మూడోసారి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కృష్ణమాచార్యులు నిరంతరం సమాజానికే సేవ చేయడం ,ఎల్లవేళలా దేవాలయంలోనే ఉంటూ ప్రజలందరికీ అందుబాటులో ఉంటూ, అటు దేవుడికి ఇటు భక్తులకి అనుసంధానంగా ఉంటూ ప్రజల శ్రేయస్సు కోరుకుంటున్నటువంటి కృష్ణమా చార్యులని హాజరైన అర్చకులు కొనియాడారు. అందువల్లనే అతనికి మళ్ళీ ఈ అవకాశం కల్పిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా కృష్ణమాచార్యులు మాట్లాడుతూ నేను చేస్తున్నటువంటి సేవలను గుర్తించి నాకు ఈ అవకాశం కల్పించిన అటువంటి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గారికి మరియు జిల్లా అర్చకుల సంఘానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ, ప్రజలందరూ ఎల్లప్పుడూ సుఖశాంతులతో ఉండాలని కోరుకుంటున్నాను.

# చక్కని చెట్లు నరికారు...

● అనంతగిరి నుండి ఖానాపురం వరకు రోడ్డు వెంట నరికిన చెట్లు..

● అలసత్వంగా అధికారులు... నిర్లక్ష్యంగా పాలకులు

**కోదాడ, జనవరి 30 (నినాదం న్యూస్):** పచ్చని చెట్లను నరికారు. పర్యావరణ పరిరక్షణకు ప్రభుత్వం అనేక కోట్ల రూపాయలను ఖర్చు చేస్తూ మొక్కల పెంపకానికి అధిక ప్రాధాన్యత ఇస్తుంది. గత టిఆర్ఎస్ ప్రభుత్వంలో హరితహారానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇచ్చింది. దీంతో రోడ్డుకు ఇరువైపులా భారీగా మొక్కలు నాటడంతో ఆహ్లాదకరమైన చెట్లు పెరిగాయి. గత ప్రభుత్వం అనుసరించిన విధానాన్ని ఈ ప్రభుత్వం అనుసరించేలా మొక్కల పెంపకానికి అధిక ప్రాధాన్యతను ఇస్తుంది. కానీ అధికారుల అలసత్వం పాలకుల నిర్లక్ష్యం కారణంగా పచ్చని చెట్లు నేలకొరిగాయి. విద్యుత్ మెయింటినెన్స్ కారణంతో అనంతగిరి నుండి ఖానాపురం వరకు రోడ్డుకు ఇరువైపులా ఉన్న చెట్లను అధికారులు పూర్తిగా నరికి వేశారు. విద్యుత్ తీగలు కొమ్మలకు అనుతున్నాయని నెపంతో



చెట్లనుతొలగించడం పై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. విద్యుత్ తీగలు ఒకవేళ చెట్ల కొమ్మలకు తాకితే...కొమ్ముల వరకు తొలగించాలని కాండం నుండి చెట్లు తొలగించడం అధికారుల అలసత్వాన్ని ప్రశ్నిస్తుందని మండల ప్రజలు చర్చించుకుంటున్నారు.

# మా భూమిని ఆక్రమించారంటూ నాయి బ్రాహ్మణుల ఆందోళన...

- మాజీ ఎంపీపీ కవితపై గ్రామస్తులు దాడికి యత్నం...
- కవిత ఇంటి ముందు టెంట్ వేసి వంట వార్పు..



**కోదాడ,జనవరి 30 (నినాదం న్యూస్):.** తమ భూమి ఆక్రమించి ఇంటి నిర్మాణం చేశారని మండల పరిధిలోని గుడిబండ గ్రామంలో మాజీ ఎంపీపీ కవిత పై గ్రామస్తులు దాడికి యత్నించారు. దీనికి సంబంధించిన వివరాలిలా వున్నాయి.గుడిబండ గ్రామంలో నాయి బ్రాహ్మణులకు ప్రభుత్వ కేటాయించిన భూమిని మాజీ ఎంపీపీ కొనుగోలు చేసి ఇల్లు నిర్మాణం చేసుకుందని ఆరోపిస్తూ మంగళవారం కొందరు నాయి బ్రాహ్మణులు మాజీ ఎం పీ పీ కవిత ఇంటి ఎదుట ఆందోళనకు దిగారు. తమ పట్టా పేపర్లతో తమ స్థలాలు తమకు అప్పజెప్పాలని కవిత ఇంటి ముందు టెంట్ వేసి కూర్చున్నారు. దీనికి కవిత అనుచరులు కొందరు అభ్యంతరం తెలపడంతో ఘర్షణకు దారి తీసింది. మహిళలు జుట్లు పట్టుకొని తన్నుకున్నారు. ఈ క్రమంలోనే కవిత పై కొందరు దాడి చేసేందుకు ప్రయత్నించగా , ఆమె అనుచరులు అడ్డుకున్నారు.ఘర్షణ పై సమాచారం తెలుసుకున్న పోలీసులు హుటాహుటీన చేరుకుని గ్రామస్తులకు నచ్చజెప్పే ప్రయత్నం చేశారు. కొంత సేపు వివాదం నడిచిన తరువాత పోలీసులు వచ్చి నచ్చజెప్పడంతో గ్రామస్తులు శాంతించారు. చివరకు వారు అక్కడి నుంచి వెళ్లిపోవడం తో వివాదం తాత్కాలికంగా సద్దు మనిగింది. అనంతరం పోలీసులు ఆందోళనకారులు వేసిన టెంటు ను తొలగించేందుకు ప్రయత్నించడం తో మరలా కొంత ఉద్రిక్తత నెలకొంది. ఆందోళన చేస్తున్న వారిలో ఒకరు పురుగుల మందు తాగేందుకు ప్రయత్నించడం తో పోలీసులు అడ్డుకున్నారు. చివరకు రెవెన్యూ అధికారులు అక్కడకు చేరుకొని పరిస్థితిని సమీక్షించారు. ఈ స్థలానికి సంబంధించిన కేసు ఆర్ డీ వో కోర్టు లో పెండింగ్ లో వున్నదని, దానిపై విచారణ జరుగుతున్నదని ఆయన తెలిపారు. విచారణ పూర్తయ్యి తదుపరి ఆదేశాలు వచ్చే వరకు ఆ నిర్మాణాన్ని సీజ్ చేస్తున్నట్లు తెలిపారు.

# యశ్వంత్ పూర్ టు గోరక్ పూర్ రైలుకు ఘన స్వాగతం



**జమ్మికుంట, జనవరి 30 (నినాదం న్యూస్):** కరీంనగర్ జిల్లాలోని అతిపెద్ద వ్యాపార కేంద్రమైన జమ్మికుంట రైల్వే స్టేషన్లో ఎన్నో రోజుల నుండి ఈ ప్రాంత వాసులు అడుగుతున్న యశ్వంత్పూర్ గోరఖ్పూర్ రైలును ఇక్కడ ఆపాలని చేస్తున్న విజ్ఞప్తికి కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ చొరవతో జమ్మికుంట ప్రాంత ప్రజల కలను నెరవేర్చడం జరిగింది. మంగళవారం జమ్మికుంట రైల్వే స్టేషన్లో యశ్వంత్ పూర్ టు గోరక్ పూర్ ఎక్స్ ప్రెస్ ప్రప్రధమంగా హాల్టింగ్ తో వయా జమ్మికుంట వచ్చిన రైలుకు జమ్మికుంట బిజెపి శ్రేణులు ఘన స్వాగతం పలికారు. ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి ముందుగా జమ్మికుంటలో రైల్ ఆగడానికి చొరవ తీసుకున్న కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ కు, అలాగే ప్రధాని మోదీ, రైల్వే మంత్రి అశ్విన్ కుమార్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యాపార కేంద్రమైన జమ్మికుంటలో యశ్వంత్పూర్ -గోరక్ పూర్ రైలు ఆగడం సంతోషకరమన్నారు. ముఖ్యంగా కరీంనగర్ పార్లమెంటు సభ్యులు బండి సంజయ్ విజప్తికి రైల్వే శాఖ స్పందించి యశ్వంత్ పూర్ నుండి గోరక్ పూర్ వెళ్లే (12591/ 12592) ఎక్స్ ప్రెస్ రైలు ఇకపై జమ్మికుంటలో ఆగేలా చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ ను ఎంపీ బండి సంజయ్ కుమార్ కలిసి వ్యాపార కేంద్రమైన జమ్మికుంటకు నిత్యం ప్రజలు రాకపోకలు సాగిస్తుంటారని అయితే పలు రైళ్లు ఇటువైపుగా వెళుతున్నప్పటికీ హాల్ట్ లేకపోవడంతో ఇబ్బందిగా మారిందని మంత్రి దృష్టికి తీసుకువెళ్లడంతో వెంటనే స్పందించిన మంత్రి రైలును జమ్మికుంటలో నిలిపేసే(స్టాపేజ్) అంశంపై చర్యలు తీసుకోవాలని రైల్వే శాఖ అధికారులను ఆదేశించారన్నారు. ఈ నేపథ్యంలో యశ్వంత్ పూర్– గోరక్ పూర్ ఎక్స్ ప్రెస్ ను జమ్మికుంటలో (స్టాపేజ్) నిలపాలని రైల్వే శాఖ జాయింట్ డైరెక్టర్ వివేక్ కుమార్ సిన్హా ఉత్తర్వులు జారీ చేశారని తెలిపారు.. ఎంపీ బండి సంజయ్ కుమార్ మరికొన్ని రైళ్లను జమ్మికుంటలో నిలపాలని కూడా విజ్ఞప్తి చేయడం జరిగిందని, విషయంలో సాధ్యాసాధ్యాలను రైల్వే శాఖ అధికారులు పరిశీలిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాడ గౌతంరెడ్డి జీడి మల్లేష్, శీలం శ్రీనివాస్, ఆకుల రాజేందర్, తూర్పటి రాజు, దొంతుల రాజ్ కుమార్, రాజేష్ ఠాకూర్, కైలాస్ కోటి గణేష్, మోడమ్ రాజు,రాకేష్ ఠాకూర్ బూరుగుపల్లి రాము, చైతన్య రెడ్డి, శిల జయప్రకాష్, మేక సుధాకర్ రెడ్డి, బచ్చు శివ కుమార్, గుర్రం పరశురామ్, నగపురి విజయ్ ,యంసాని సమ్మయ్య, దేవులపల్లి నవీన్,కొండ్లే పాపయ్య,శనిగరపు రవి మహిళలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అమరుల త్యాగాలు మరవలేనివి

- అదనపు కలెక్టర్ లక్ష్మీ కిరణ్



**కరీంనగర్, జనవరి 30(నినాదం న్యూస్ ):** దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించి అమరులైన వారి త్యాగాలను గుర్తిస్తూ భావితరాలకు తెలియజేయడం మన బాద్యత అని అదనపు కలెక్టర్ లక్ష్మి కిరణ్ అన్నారు.అమరవీరుల సంస్కరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జాతిపిత మహాత్మాగాంధీ వర్ధంతిని పురస్కరించుకుని అమరవీరుల సంస్మరణ దినోత్సవం అధికారులు, ఉద్యోగులు పాల్గొని స్వాతంత్రోద్యమ అమరులకు శ్రద్ధాంజలి ఘటించారు. అమరుల ఆశయాలను ముందుకు తీసుకెళ్తామనే ధృడ సంకల్పంతో వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ రెండు నిమిషాలు మౌనం పాటించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించి అమరులైన అమర వీరుల స్మృత్యర్థం ప్రతి సంవత్సరం జనవరి 30 న అమర వీరుల సంస్మరణ దినోత్సం సందర్భంగా 2 నిమిషాలు మౌనం పాటించడం జరుగుతుందని అన్నారు. భారత స్వతంత్ర పోరాటంలో ఎందరో మహనీయులు తమ ప్రాణాలను ఫణంగా పెట్టి త్యాగం చేసి అమరులుగా నిలిచారని, వారి త్యాగాల ఫలితాలను నేడు మనం అనుభవిస్తు న్నామని అన్నారు. వారి పోరాట స్ఫూర్తిని భావితరాలకు తెలియ జేయడం మన బాధ్యత అన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ పవన్ కుమార్, కలెక్టరేట్ ఏ ఓ సుధాకర్,సిబ్బంది, అధికారులు వారి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా పులిందర్ రెడ్డి వర్ధంతి వేడుకలు...

**కోదాడ, జనవరి 30 (నినాదం న్యూస్):** పట్టణంలో అమరజీవి కామ్రేడ్ జూలకంటి పులిందర్ రెడ్డి గారి 11 వర్ధంతినీ బుధవారం ఘనంగా నిర్వహించారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మెదరమెట్ల వెంకటేశ్వరరావు ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు . పార్టీ కోసం ఆయన చేసిన సేవలను కొనియాడారు ఆయన ఆశయ సాధనకు పార్టీలోని ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. సిపిఎం టౌన్ కార్యదర్శి ఎం ముత్యాలు టౌన్ కమిటీ సభ్యులు దాసరి శ్రీనివాస్ పార్టీ సభ్యులు తిరపయ్య శ్రీనివాస్ ఏసోబు ఏడుకొండలు వెంకన్న సత్తిరెడ్డి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# వాసవి క్లబ్ వనితా క్లబ్ ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్

- లెంకలపల్లి శరత్ కుమార్, పూర్ణిమ ఆధ్వర్యంలో కార్యక్రమం



**జమ్మికుంట, జనవరి 30 (నినాదం న్యూస్):** మహాత్మా గాంధీ వర్ధంతి పురస్కరించుకొని జమ్మికుంట పట్టణంలోని వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో వాసవి క్లబ్ ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్ నిర్వహించారు. వాసవి క్లబ్ అధ్యక్షుడు లెంకలపల్లి శరత్ కుమార్ వాసవి అనిత క్లబ్ అధ్యక్షురాలు మురికి పూర్ణిమ ఆధ్వర్యంలో మంగళవారం పట్టణంలోని వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో స్వచ్ఛభారత్ నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో ఉన్న పిచ్చి మొక్కలను మహిళలు తీసివేయగా ఆలయ ప్రాంగణాన్ని వాసవి క్లబ్ సభ్యులు శుభ్రపరచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సేవ చేయడంలో ఆర్యవైశ్యులు ముందుంటారని అందులో నిబద్ధత కలిగిన వాసవి క్లబ్ సభ్యులు సేవతోపాటు ప్రజలకు అవసరమయ్యే కార్యక్రమాలను నిర్వహిస్తూ ఎప్పటికప్పుడు ద్వారా సేవలను విస్తృతంగా ముందుకు తీసుకెళ్లడం జరుగుతుందని వారు అన్నారు. మహనీయుడు మహాత్మా గాంధీ వర్ధంతి పురస్కరించుకొని వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో స్వచ్ఛ భారత్ నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని వారు తెలిపారు. రానున్న రోజుల్లో వాసవి క్లబ్ వనితా క్లబ్ ద్వారా నిరుపేద వైశ్య కుటుంబాలకు మరిన్ని సేవలందిస్తామని వారు సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ పండిత క్లబ్ అధ్యక్షులు లెంకలపల్లి శరత్ కుమార్ మురికి పూర్ణిమ ప్రధాన కార్యదర్శి కాసం నాగరాజు కోశాధికారి కృష్ణమూర్తి ఆర్ సి రావికంటి నీలకంఠం మాజీ అధ్యక్షుడు ఐతా సుధాకర్ అడిషనల్ జనరల్ సెక్రెటరీ యాద శ్రీధర్ వ్యాంసాని రమేష్ పలువురు వాసవి క్లబ్ వనిత సభ్యులు పాల్గొన్నారు.

NewsNinadam
newsninadam
ninandamtelugu
నినాదం



## మానవత్వం చాటుకున్న పాడి ఉదయ్ నందన్ రెడ్డి

**జమ్మికుంట, జనవరి 30 (నినాదం న్యూస్):** మంగళవారం వీణవంక మండల కేంద్రానికి చెందిన గెల్లు అశోక్ ఇటీవల అనారోగ్యంతో మరణించడం జరిగింది, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ పాడి ఉదయ్ నందన్ రెడ్డి తన అనుచరుల చే వారి కుటుంబానికి ఆర్థిక సహాయంగా ?5,000/- ఐదు వేల రూపాయలను అందజేశారు. ఈ కార్యక్రమంలో వీణవంక మాజీ జడ్పిటిసి దసారపు ప్రభాకర్, వీణవంక గ్రామ మాజీ సర్పంచ్ చిన్నాల ఐలయ్య యాదవ్, వీణవంక మండల కో ఆప్షన్ సభ్యులు అబ్దుల్ హమీద్, అమృత ప్రభాకర్, సమిండ్ల చిట్టీ,నాగేందర్,తాళ్లపెల్లి కుమారస్వామి, దసారపులోకేష్, వంశీకృష్ణ, చిన్నాల శ్రీకాంత్,తోట్ల రాకేష్, కోరే రాకేష్,ఉమేష్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మ జ్యోతిబా పూలే

## యునైటెడ్ ఫ్రంట్ ఆవిర్భావం



**కరీంనగర్, జనవరి 30(నినాదం న్యూస్ )**

హైదరాబాద్ లో ఎమ్మెల్సీ కవిత ఆద్వర్యంలో జరిగిన మహాత్మ జ్యోతిబా పూలే యునైటెడ్ ఫ్రంట్ ఆవిర్భావం సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఏంఎల్ సి ని కలవడం జరిగింది.రానున్న రోజుల్లో కవిత నాయకత్వంలో బిసి ల సమస్యల మీద కలసి పనిచేయడం కోసం. మంగళవారం రోజున జరిగిన సమావేశంలో కరీంనగర్ మాజీ మేయర్ రాష్ట్ర సివిల్ సప్లయ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ సర్దార్ రవీందర్ సింగ్, తెలంగాణ నాయీబ్రాహ్మణ ఐక్యవేదిక రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గుంజపడుగు హరిప్రసాద్ కలిసి నిర్ణయం చేయడం జరిగింది. పూలే యునైటెడ్ ఫ్రంట్ తో కలిసి పని చేయడానికి నిర్ణయం చేయడం జరిగింది.

## మాల్యాల శ్రీ సమ్మక్క సారలమ్మ జాతర స్థల పరిశీలన

**జమ్మికుంట, జనవరి30 ( నినాదం న్యూస్):** ఇల్లందకుంట మండలంలోని మల్యాల, వాగొడ్డు రామన్న పల్లె గ్రామాల పరిధిలో గత కొన్ని సంవత్సరాలుగా నిర్వహించే శ్రీ సమ్మక్క సారలమ్మ జాతర స్థలన్నీ ఇల్లందకుంట ఎంపీడీవో శంకర్ హాజరై స్థల పరిశీలన చేశారు.. ఈ సందర్భంగా ఎంపీడీవో శంకర్ మాట్లాడుతూ సమ్మక సారలమ్మ జాతరకు హాజరయ్యే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఏర్పాట్లు చేయాలని మాల్యాల సర్పంచ్ గురుకుంట్ల సాంబయ్య, వాగొడ్డు రామన్న పల్లి సర్పంచ్ పుట్ట రాజు, శ్రీ సమ్మక్క సారలమ్మ ఉత్సవ కమిటీ అధ్యక్షులు గురుకుంట్ల రాజీర్ లతో కలిసి చర్చించారు..ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు మేదరి నరేందర్, వార్డు సభ్యులు తాడెం సతీష్, కళ్యాణ్, కమిటీ సభ్యులు అరెల్లి తిరుపతి, గోవావర్ధన్, కొరకండ్ల శ్రీనివాస్ ,గుడికందుల సంపత్ ,మురహరి గోపాల్, తిరుపతి మొద్దయ్య ,చిరుమళ్ళ మొగిలి, కారింగుల లక్ష్మీపతి, గొర్రె అనిల్ పాల్గొన్నారు..



# మహాత్మా గాంధీ సిద్ధాంతాలు నేటి పాలకులు, ప్రజలకు ఎంతో స్ఫూర్తిదాయకం

● **జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా**



**జగిత్యాల, జనవరి 30(నినాదం న్యూస్):** మహాత్మా గాంధీ సిద్ధాంతాలు నేటి పాలకులు, ప్రజలకు ఎంతో స్ఫూర్తిదాయకం. ప్రపంచదేశాలకే అనుసరణీయమని జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా అన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లో సమావేశ మందిరంలో వర్ధంతి సందర్భంగా అదనపు కలెక్టర్లు బి.ఎస్. లత, దివాకర లతో కలిసి మౌనం పాటించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్వాతంత్రోద్యమంలో మహాత్మ గాంధీజీ జాతిని ఏకం చేసేందుకు సత్యం, ధర్మం, అహింసాలను ఆయుధంగా మలుచుకొని విభిన్న సంస్కృతి, విభిన్న ఏకత్వాలను ఏకాభిప్రాయంగా తీసుకోని స్వాతంత్ర్య ఉద్యమంలో ఎందరో దేశభక్తుల ఐకమత్యంతో స్వాతంత్ర్యం సాధించారని తెలిపారు. అందరికి ప్రజాస్వామ్య ఫలాలు అందే విధంగా బాధ్యతాయుతంగా అందరి అవసరాలకు అనుగుణంగా ఉండి మనమంతా కృషి చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. బాపూజీ చూపిన సత్యం, అహింసా మార్గాలు భావితరాలకు బంగారు బాటగా నిలిచాయని, ఒక సామాన్య కుటుంబంలో జన్మించిన బాపూజీ తాను నమ్మిన సిద్ధాంతాలను ఆచరించి భారత దేశంలోనే కాకుండా ప్రపంచ చరిత్రలోనే తనదైన గుర్తింపు పొందారు. మహోన్నత వ్యక్తిగా అవతరించారు. మహాత్ముడి జన్మదినమైన అక్టోబర్ 2ను ఐక్యరాజ్య సమితి 'అంతర్జాతీయ అహింసా దినోత్సవం'గా ప్రకటించింది. ఇది భారతీయులకు ఎంతో గర్వ కారణం. భారతీయులుగా ఆయన నమ్మిన సిద్ధాంతాలను ఆచరించినపుడే ఆయన ఆశయాలకు ఒక అర్థం, పరమార్థమని మహాత్ముడి జీవితం నేటి తరానికి ఎంతో స్ఫూర్తిదాయకమని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు బి.ఎస్. లత, దివాకర, కలెక్టరేట్ ఏ.ఓ. హన్మంతరావు, ఎస్సీ కార్పోరేషన్ ఈ.డి. లక్ష్మి నారాయణ, వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ పర్యవేక్షకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# జెడ్పీటీసీకి బేషరతుగా క్షమాపణ చెప్పాలి

● **బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు జివి రామకృష్ణారావు**



**కరీంనగర్, జనవరి 30(నినాదం న్యూస్ )**

కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు జివి రామకృష్ణారావు మాట్లాడుతూ, సోమవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో ప్రోటోకాల్ పాటించకుండా స్థానిక జడ్పిటిసి తాళ్లపల్లి శేఖర్ గౌడ్ ను వేదికపై తమతో పాటు కూర్చోనివ్వ కుండా పోలీసులతో బయటకు గెంటించి ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు అవమానపరచడాన్ని తీవ్రంగా ఖండించారు. గత ప్రభుత్వం కానీ అంతకుముందు ప్రభుత్వం కానీ ఒక జడ్పిటిసిని వేదికపై కూర్చోబెట్టే సాంప్రదాయం ఉన్నదని, కవ్వంపల్లి సత్యనారాయణ ఎమ్మెల్యే అయినప్పటినుండి తన ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నాడని, గన్నేరువరంలో జరిగిన సమావేశంలో కూడా జడ్పిటిసి రవీందర్ రెడ్డిని వేదికపైకి రాకుండా సమావేశం నుండి బయటకు పంపేశారని అన్నారు. ఈ జీవో 1991 లో ఉమ్మడి రాష్ట్రంగా ఉన్నప్పటిదని మీరు డాక్టర్ చదివారో లేదో నాకు అర్థం కావడం లేదని, అవసరం ఉన్నప్పుడు జెడ్పిటిసిలకు వేదికలపై కుర్చీ వేయాలని జీవోలో ఉందని, మీ అధికార బలంతో అవుట్ డేటెడ్ జీవోను మాపై రుద్దడం ఏంటని ప్రశ్నించారు. మానకొండూరు చరిత్రలో ఎంపీడీవో కార్యాలయంలో జెడ్పిటిసినీ పోలీసులు గూండాల్లాగా గంటేసిన చరిత్రలేదని, ఆరేపల్లి మోహన్ ఇక్కడ ఎమ్మెల్యేగా పనిచేశారని వారు కూడా ఒక రాజకీయ పద్ధతిలో ముందుకెళ్లారని, రసమయి బాలకిషన్ 10ఏండ్లు ఎమ్మెల్యేగా ఉండి రాజకీయ పద్ధతిని గౌరవించారని, ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ భాష వ్యవహారంను ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. కాబట్టి పిచ్చిపిచ్చి వేషాలు మానాలని కవ్వంపల్లిని హెచ్చరించారు. ఎలక్షన్ల కంటే ముందు రాజకీయాలు ఉండాలి కానీ ఎలక్షన్ల తర్వాత అభివృద్ధిలో ముందుకు పోవాలని మీ పార్టీకి చెందిన మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారని గుర్తు చేశారు. మీ పార్టీకి చెందిన మంత్రులు ఎమ్మెల్యేలు ఈ జీవోను ఎంతవరకు పాటిస్తున్నారని ప్రశ్నించారు. వారికి చదువు వచ్చు కాబట్టి పాటించరని మీరు మంది మాటలు పట్టుకుంటారు కాబట్టి జీవోను పాటిస్తున్నారని ఎద్దేవా చేశారు. 2009 నుండి కవ్వంపల్లి ఎమ్మెల్యే కావాలనే ఉద్దేశంతో రాజకీయాల్లోకి వచ్చారని, ప్రజాసేవ కోసం కాదని ఇందుకోసం మూడు నాలుగు పార్టీలు మారారని అన్నారు. పార్టీలు మారుకుంటూ వచ్చిన కారణంగా రాజకీయ వ్యవస్థ పై సంపూర్ణ అవగాహన లేదని ఇప్పటికైనా అవగాహన పెంచుకోవాలని కోరుతున్నామన్నారు. ఎమ్మెల్యే కవ్వంపల్లి ఈ జీవో కు సంబంధించి బహిరంగ పత్రిక సమావేశం ఏర్పాటు చేయాలన్నారు. ఇవాళ కవ్వంపల్లి దొరల పాలన అని మాటిమాటికి ప్రస్తావిస్తున్నారని, దొర దొరసాని పక్కన కూర్చోండి దొరల పాలన కవ్వంపల్లే చేస్తున్నారని ఎద్దేవా చేశారు. మా పార్టీకి సంబంధించిన ఎమ్మెల్యేలు ఒక్కరు కూడా ఏకవచనంతో మాట్లాడలేదని, ఇతర పార్టీ నాయకులపై బిఆర్ఎస్ పార్టీ కక్ష సాధింపు చర్యలు చేయలేదన్నారు. ఇకనుండి మానకొండూర్ నియోజకవర్గంలో మీ వెంట నీడలాగా బిఆర్ఎస్ పార్టీ ఉంటుందని మీరు చేసే కార్యక్రమాలను బట్టబయలు చేసి మీ తప్పులను ప్రజలకు తెలియజేస్తామని, మానకొండూరు నియోజకవర్గం లో ప్రతి బిఆర్ఎస్ కార్యకర్త తన సొంత ఫోన్ నుండే మీరు చేసిన అక్రమాలను వీడియోలు తీసి పంపుతామని అన్నారు. ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ కాదు కదా మీ తాతల దిగివచ్చిన కూడా బిఆర్ఎస్ పార్టీ నాయకులు భయపడరని, ఎన్ని కేసులు పెట్టుకుంటావో పెట్టుకో భయపడే ప్రసక్తి లేదని అన్నారు. పొన్నం ప్రభాకర్ జిల్లాకు మంత్రిగా ఉన్నారని వారికి జిల్లాకు చెందిన అడ్మినిస్ట్రేషన్ చేయవలసిన బాధ్యత ఉంటుందని కావున జిల్లాకు చెందిన అధికారులకు ఎమ్మెల్యేలకు తగిన సూచనలు చేయాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గానికి చెందిన జడ్పిటిసిలు తాళ్ళపల్లి శేఖర్ గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, రవీందర్ రెడ్డి, సిద్ధం వేణు, ఎంపీపీ కేతిరెడ్డి వనితా- దేవేందర్ రెడ్డి మాజీ సుడా డైరెక్టర్ తిరుపతి నాయక్, స్థానిక సర్పంచ్ రొడ్డ పృథ్వీరాజ్ నాయకులు గుర్రం కిరణ్ ,ఎరుకల శ్రీనివాస్ గౌడ్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులందరికీ సాగునీరు అందిస్తాం..

**గుంట కూడా ఎండనివ్వం...**

**పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు**



పెద్దపల్లి జనవరి 30: (నినాదం న్యూస్): కాల్వశ్రీరాంపూర్ మండలంలోని మడిపల్లి హుస్సేన్ మియా వాగును పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు పరిశీలించారు. ఈ సందర్భంగా పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు మాట్లాడుతూ గత నెల రోజులుగా జెసిబిల ద్వారా ఎస్సారెస్పీ కాలువలు మరమ్మతులు చేస్తూ రైతులందరికీ నీరందించేందుకు కృషి చేస్తున్నామన్నారు. హుస్సేన్ మియా వాగులోకి ఎస్సారెస్పీ నీటిని ఎల్లప్పుడూ విడుదల చేసే విధంగా ప్రత్యేక కాల్వను ఏర్పాటు చేసి శాశ్వత పరిష్కారం కోసం కృషి చేస్తానన్నారు. రైతులు తమ పంట పొలాల్లో తీసిన కలుపు చెత్తను కాలువల్లో పడేయకుండా చూడాలని కోరారు. చివరి ఆయకట్టు వరకు నీరు అందించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ద్వారా ప్రత్యేక జీవో తీయించి శాశ్వత పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. రైతులెవరు అధైర్య పడవద్దని రైతులందరికీ సాగునీరు అందిస్తామని వారు హామీ ఇచ్చారు. అసెంబ్లీ ఎన్నికల్లో పెద్దపల్లి ఎమ్మెల్యేగా చింతకుంట విజయరమణ రావు విజయం సాధించాలని మడిపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్త కట్టుకూరి మల్లయ్య ఆంజనేయ స్వామి, శివాలయంలో 51 కొబ్బరికాయలతో ప్రత్యేక అభిషేకాలు ఎమ్మెల్యే విజయరమణ రావు చేతుల మీదుగా నిర్వహించారు. గ్రామ పురోహితుడు సువర్ణ రాజేంద్ర శర్మ పూర్ణకుంభంతో స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గోపగాని సారయ్య గౌడ్, ఎం డి మునీర్,లంక సదయ్య, తూముల మనోహర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామస్థులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# పలు అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొన్న ఎమ్మెల్యే



గోదావరిఖని జనవరి 30 (నినాదం న్యూస్): నియోజకవర్గంలోని ఎక్కలపల్లి గ్రామంలో పర్యటించిన రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాకూర్. అనంతరం పలు అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఎలుకలపల్లి సర్పంచ్ చిట్టబోయిన స్వరూప రాజ్ కుమార్ ఆధ్వర్యంలో ఎల్లలపల్లి గేట్ నుండి సబ్బితం వరకు రోడ్డు నిర్మాణం కోసం శంకుస్థాపన, వైకుంఠ ధామం, బతుకమ్మ ఘాట్ ల కోసం సిసి రోడ్ల ఏర్పాటు, సోలార్ సిస్టమ్స్, స్వయం సహాయక సంఘం మహిళా బిల్డింగ్, మిని కమ్యూనిటీ హాల్ ప్రారంభోత్సవం చేశారు ఈ కార్యక్రమంలో అధికారులు నాయకులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ తమ గెలుపు కృషి చేసిన ప్రజలకు రుణపడి ఉంటానని తెలిపారు. ఇక సంక్షేమ పథకాల అమలు పై దృష్టి సారించాలని తెలిపారు. సంక్షేమ పథకాల కోసం ప్రజలు ఎవరు కూడా దళారులను నమ్మి మోసపోవద్దని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందేలా చూస్తామని అన్నారు. దలరులు ఎవరైనా సరే ఊరుకునేది లేదు. ప్రజలను మోసం చేస్తే తప్పకుండా చట్టపరమైన చర్యలు తప్పవని అన్నారు. అంతే కాకుండా ప్రతి ఒక్కరికి ఎలాంటి అవసరం ఉన్నా తనని నేరుగా సంప్రదించాలని సూచించారు. ప్రజలు మధ్యవర్తులు ఎవరిని నమ్మి మోసవద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వివిధ విభాగాల అధ్యక్షులు కార్యకర్తలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మహాత్మా గాంధీ వర్ధంతి వేడుకలు...



సుల్తానాబాద్, జనవరి 30 (నినాదం న్యూస్): మండల కేంద్రంలో మంగళ వారం జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు పట్టణంలోని ఆర్య వైశ్య భవన్ ఎదుట గల మహాత్మా గాంధీ విగ్రహానికి ఆర్యవైశ్యులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఆర్య వైశ్య సంఘం గౌరవ అధ్యక్షులు,అధ్యక్షులు కొమురవెల్లి రామ్మూర్తి,కొమురవెల్లి భాస్కర్, సెక్రెటరీ పల్లా శ్రీనివాస్,వాసవి మాత దేవాలయం చైర్మన్ చకిలం మారుతి,శివాలయం చైర్మన్ అల్లంకి సత్యనారాయణ,పట్టణ ఆర్యవైశ్యసంఘం యూత్ అధ్యక్షులు శివసత్రి ప్రసాద్, సామాజిక సేవకులు పల్లకిషన్, ముత్యాల కిషన్,నగునూరి ప్రసాద్, వాసవి వనిత క్వీన్స్ క్లబ్ రీజియన్ చైర్మన్ అల్లంకి లింగమూర్తి, రీజియన్ సెక్రెటరీ బాదం వాణి, జోన్ చైర్ పర్సన్ యంసాని రమాదేవి, అధ్యక్షురాలు జెకెట్టి సుమ, సెక్రెటరీ కొమురవెల్లి అరుణ, వాసవి క్లబ్ అధ్యక్షుడు అక్కినపల్లి సత్యనారాయణ, సెక్రెటరీ కొమురవెల్లి రమేష్, ట్రెజరర్ పుల్లూరి రమేష్, రామిడి రవీందర్ తో పాటు ఆర్యవైశ్య సంఘం సోదర సోదరీ మణులు,వాసవి క్లబ్, వాసవి వనితా క్వీన్స్ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అలాగే మహాత్మా గాంధీ వర్ధంతి పురస్కరించుకొని వాసవి మాత దేవాలయం ఆవరణలో స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. అలాగే ఆర్యవైశ్య సంఘం నాయకులు పల్ల భగవాన్ తల్లి అహల్యమ్మ మృతి పట్ల రెండు నిమిషాలు మౌనం పాటించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు.




## కుష్టి వ్యాధి నివారణకు కృషి చేయాలి

రామగిరి, జనవరి 30 (నినాదం న్యూస్): కుష్టి వ్యాధి నివారణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు అన్నారు. రామగిరి మండలం రత్నాపూర్ గ్రామంలో మహాత్మా గాంధీ వర్ధంతిని పురస్కరించుకుని ప్రపంచ కుష్టి వ్యాధి నివారణ దినోత్సవం ఏర్పాటు చేసారు. కుష్టి వ్యాధి నివారణకు కృషి చేయాలి ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సెక్రటరీ పెండ్లి రమ్య, ఎంఎల్ హెచ్ పీ కర్రావుల. నవ్యశ్రీ, వార్డ్ సభ్యులు బొంగురాల రవి, కారోబార్ కొండపర్తి శ్రీనివాస్, ఏ.ఎన్.ఎం అంగూరి.విజయ లక్ష్మి, గడ్డం సునీత,మేడ స్వరూప,పంజా సంపత్,పోస్టు మాస్టర్ వెంకన్న, జక్కుల ఆశాలు అంగూరి రమేష్, గుండ రాధయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పౌర హక్కుల దినోత్సవం




రామగిరి, జనవరి 30 (నినాదం న్యూస్)

పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం ముస్యాల గ్రామంలో మంగళవారం గ్రామ సర్పంచ్ రామగిరి లావణ్య అధ్వర్యంలో పౌర హక్కుల దినోత్సవం ఘనంగ నిర్వహించడం జరిగింది... ఈకార్యక్రమంలో ఆర్ ఐ రాజబాపు, ఎస్ ఐ మదుసూధన్, కార్యదర్శి పర్శరాం, హెచ్ ఎం బాలశివా రెడ్డి, హెల్తు సూపర్ వేజర్ సీతారాములు, హెల్త్ డిపార్ట్ మెంట్ లత, ఏ ఎన్ ఎం స్వరూప, ఆశ, నీల, గ్రామస్థులు రాము, అంకయ్య, నవీన్, రాకేష్ , గట్టయ్య, తిరుపతి, సాగర్, కృష్ణ పాల్గొన్నారు.

## గ్రామీణ మహిళలకు కుట్టు మిషన్ శిక్షణ కార్యక్రమం....




సుల్తానాబాద్, జనవరి 30 (నినాదం న్యూస్): సుల్తానాబాద్ మండల కేంద్రంలోని చిన్నకల్వల గ్రామంలో మంగళవారం నివేద వెల్ఫేర్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో గ్రామంలోని మహిళలకు పలు రకాల కోర్సులలో గల కుట్టు మిషన్ శిక్షణ కార్యక్రమాన్ని సర్పంచ్ ఏరుకొండ రమేష్ గౌడ్ ప్రారంభించారు. ఈ మేరకు గ్రామాల్లోని మహిళలకు వృత్తి ఉపాధి కొరకు శిక్షణ నేర్పించి,అనంతరం 30 శాతం సబ్సిడీపై కుట్టు మిషన్లు అందజేస్తామని ఫౌండేషన్ జిల్లా ఇన్చార్జ్ మమత తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని మహిళలందరూ సద్వినియోగం చేసుకోవాలని శిక్షణ నిర్వాహకురాలు శారద సూచించారు.

## ఘనంగా మహాత్మా గాంధీ వర్ధంతి వేడుకలు

**మంథని జనవరి 30 ( నినాదం న్యూస్)**



మంథని పట్టణంలో మహాత్మా గాంధీ వర్ధంతి వేడుకలు ఘనంగా జరిగాయి. మంథని గాంధీ చౌక్ లో మంగళవారం జడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్ ఆదేశాల మేరకు బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు ఏగోలపు శంకర్ గౌడ్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈక్రమంలో వేల్పుల గట్టయ్య కొట్టే రమేష్ ఆసిఫ్ ఖాన్ డిగంబర్ తదితరులు పాల్గొన్నారు.

## ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటుకు దరఖాస్తుల ఆహ్వానం

● జిఎం. ఇండస్ట్రీస్ ఎస్.మధుసూదన చారి

**పెద్దపల్లి, జనవరి 30: (నినాదం న్యూస్):** ప్రభుత్వ సబ్సిడీతో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటు కొరకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామని జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ ఎస్.మధుసూదన చారి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఆహార శుద్ధి సంస్థ ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ అనుమతితో పెద్దపల్లి జిల్లాలో ప్రధానమంత్రి ఫార్మలైజేషన్ ఆఫ్ మైక్రోఫుడ్ ప్రాసెసింగ్ ఎంటర్ ప్రైజెస్ పీఎంఎఫ్ఎంఈ స్కీం కింద 35 శాతం రుణ రాయితీతో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటుకు రుణాలు మంజూరు కొరకు జనవరి 31 నుండి ఆసక్తి ఉన్నవారు దరఖాస్తులు చేసుకోవాలని తెలిపారు. జిల్లాలోని రైతులు, మహిళలు, నిరుద్యోగ యువత, స్వయం సహాయ సంఘాలు, రైతు ఉత్పత్తిదారుల సంఘాలు, ప్రైవేట్ ఆహార పరిశ్రమలు, స్వచ్ఛంద సంస్థలు, గ్రామీణ యువత, ఎవరైనా ఆసక్తి కలిగిన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలని కోరారు. రైస్ మిల్లులు, వాటికీ సంబంధించిన సార్ట్ టెక్స్, ఎఫ్ఆర్ కె మిషనరికి సంబంధించి సబ్సిడీ రుణ సదుపాయం సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. తమ దరఖాస్తును పూర్తి వివరాలతో ఆధార్ కార్డు, పాన్ కార్డు, బ్యాంక్ పాస్ పుస్తకం, కరెంట్ బిల్లు, యూనిట్ యొక్క సంబంధించిన వివరాలతో జిల్లా డిఆర్పి మియాపురం రామకృష్ణ సెల్ నంబర్ 6305345388 లో సంప్రదించాలని, తమ దరఖాస్తును సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని రూమ్ నెం. 231 లో గల జిల్లా పరిశ్రమల శాఖ కార్యాలయంలో సమర్పించాలని మధుసూదన చారి ఆ ప్రకటనలో తెలిపారు.

## నూతన సిఐ దేవయ్యకు సన్మానం




**మంచిర్యాల ప్రతినిధి జనవరి 30 (నినాదం న్యూస్)**
బెల్లంపల్లి వన్ టౌన్ పోలీస్ స్టేషన్ సిఐ గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎస్ హెచ్ ఓ దేవయ్య ను తాజ్ బాబా సేవా సమితి సభ్యులు శాలువా,పూలమాలలతో మంగళవారం ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా అధ్యక్షుడు ఉస్మాన్ పాషా,ఎస్ హెచ్ ఓ దేవయ్య లు మాట్లాడుతు యువత చెడు అలవాట్లకు దూరం ఉండాలని,గంజాయి మత్తు పదార్థాలు ఎవరైనా సేవిస్తే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.సమాజంలో తాజ్ బాబా సేవాసమితి చేస్తున్న కార్యక్రమాలను సిఐ ప్రత్యేకంగా అభినందించారు.నేటి యువత చెడు మార్గాలను వీడి సేవా సమితి కార్యక్రమాల్లో పాల్గొనాలని కోరారు.ఈ కార్యక్రమంలో సభ్యులు సలీం,గౌస్,ధనుంజయ్ తదితరులు పాల్గొన్నారు.

# తీర్చలేని హామీలతో కాంగ్రెస్ ప్రభుత్వం.......

● మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి



**మంచిర్యాల ప్రతినిధి జనవరి 30 (నినాదం న్యూస్):** ప్రజల అవసరాలు తీర్చలేని హామీలతో ప్రజలను మభ్యపెడుతు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని నడిపిస్తుందని మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు.మంగళవారం బెల్లంపల్లి పట్టణంలోని పద్మశాలి భవన్ లో నియోజకవర్గస్థాయి బిఆర్ఎస్ కార్యకర్తల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.రానున్న లోక్ సభ ఎన్నికల్లో కార్యకర్తలు,నాయకులు సమన్వయంతో పనిచేసి బిఆర్ఎస్ గెలుపుకు కృషి చేయాలన్నారు.కాంగ్రెస్ అధికారంలోకి రాగానే బిఆర్ఎస్ నేతలపై తప్పుడు కేసులు బనాయించారని,అయినా తాము భయపడేది లేదన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం 50రోజుల్లో సుమారు14వేల కోట్ల రూపాయలు అప్పులు చేసిందని ఆయన అన్నారు.అంతేకాకుండా సింగరేణి సంస్థను సైతం ఆదానికి అమ్మేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కుట్రలు పన్నుతున్నారని ఈ విషయం కార్మికులు,ప్రజలు గ్రహించాలని అన్నారు.యూబ్యాట్ చానల్లు,కొన్ని పత్రికలు ఎన్నికలకు ముందు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీపై తప్పుడు ప్రచారాలు చేశాయని పేర్కొన్నారు.అనంతరం మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య మాట్లాడుతు ఎన్నికల్లో గెలుపోటములు సహజమేనని,కార్యకర్తలు ఎవరు కూడా నిరాశలకు గురి కావద్దని అన్నారు.కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6గ్యారంటీలు అమలు చేసే వరకు ప్రజల పక్షాన పోరాడుతామని పేర్కొన్నారు.మాజీ ఎమ్మెల్సీ పురాణం సతీష్ మాట్లాడుతు బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు చేతకాని దద్దమ్మలు కారని,అధికారం కోల్పోయినా ప్రజల పక్షాన ఉండి పోరాడుతామన్నారు.కాంగ్రెస్ నాయకులు తమ కార్యకర్తల జోలికి వస్తే తొక్కి నార తీస్తామని హెచ్చరించారు.స్థానికులకే బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్ష పదవీ ఇవ్వాలని ఈ విషయంపై అధిష్టానం దృష్టి సారించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే దివాకర్ రావు,ఎం ఎల్ సి దండె విఠల్,మాజీ మంత్రి బోడ జనార్ధన్,జెడ్ పి వైస్ చైర్మన్ తొంగల సత్యనారాయణ,మాజి మార్కెట్ కమిటీ చైర్మన్ నిరంజన్ గుప్తా నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

### స్థానికులకే జిల్లా అధ్యక్ష పదవి కేటాయించాలి

బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్ష పదవిని స్థానికులకే ఇవ్వాలని మాజీ ఎమ్మెల్సీ పురాణం సతీష్ అన్నారు. మంగళవారం మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలో బిఆర్ఎస్ నియోజకవర్గ స్థాయి నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు.స్థానికంగా ఉండకుండా ఎక్కడో ఉంటున్న వారికి జిల్లా అధ్యక్ష పదవులు ఇవ్వొద్దని,స్థానికంగా అందరికీ అందుబాటులో ఉండే వారికి పదవులు ఇస్తే మంచి పలితాలు ఉంటాయని అన్నారు.స్థానికేతరులకు జిల్లా అధ్యక్ష పదవి ఇచ్చినందుకే అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి చవిచూశామని,ఈ విషయమై అధిష్టానం దృష్టి సారించాలన్నారు.బిఆర్ఎస్ పార్టీకి నూతనంగా జిల్లా అధ్యక్ష పదవీ స్థానికులకే కేటాయించాలని ఆయన మాట్లాడుతున్న సమయంలో నాయకులందరు చప్పట్లు కొడుతు తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు.

## అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు పండబెట్టి తొక్కినా సిగ్గురాని బిఆర్ఎస్...

● టిపిసిసి ఓబిసి సెల్ రాష్ట్ర వైస్ చైర్మన్ బడి ప్రభాకర్ యాదవ్



**మంచిర్యాల ప్రతినిధి జనవరి 30 (నినాదం న్యూస్)**
గత అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు,కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు బిఆర్ఎస్ పార్టీ నాయకులను పండబెట్టి తొక్కినా ఇంకా సిగ్గు రాలేదని టిపిసిసి ఓబిసి సెల్ రాష్ట్ర వైస్ చైర్మన్ బండి ప్రభాకర్ యాదవ్ అన్నారు.మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలో స్థానిక పద్మశాలి భవన్ లో బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశంలో ఆ పార్టీ నాయకులు పురాణం సతీష్ కాంగ్రెస్ పార్టీని పండబెట్టి తొక్కుతా అని మాట్లాడడం అతని అవివేకానికి నిదర్శనమని అన్నారు.ఈ విషయమై ప్రభాకర్ హైదరాబాద్ నుండి ఫోన్ లో మాట్లాడుతు నీవు ఏనాడైనా ప్రజాపోరు ఎన్నికల్లో నిలబడి గెలిచావా అని ప్రశ్నించారు.ఇక మీ పాలన చాలని ప్రజలు బుద్ధి చెప్పిన కూడా,సిగ్గు లేకుండా కాంగ్రెస్ పార్టీ పట్ల అసభ్యకరమైన వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటని అన్నారు.మరోసారి కాంగ్రెస్ పార్టీ పట్ల అసభ్యకరమైన వ్యాఖ్యలు చేస్తే బెల్లంపల్లిలోని వీధుల్లో పరుగులు పెట్టించి మరీ తరిమికొడతామని ఆయన హెచ్చరించారు. పండబెట్టి తొక్కుతారా, ఇలాంటివి చేసే గత ఎన్నికల్లో చిత్తు చిత్తుగా ఓడిపోయినా సిగ్గు రాలేదా అని అన్నారు.ప్రజలకు ఏదైనా సందేశం ఇవ్వండి ఇలా బెదిరింపులు కాదు అని హితవు పలికారు.ఇలాంటి అసంధర్బ వ్యాఖ్యలు చేస్తే మళ్ళీ ఎమ్మెల్సీ పదవి ఇస్తారేమోనని ఆశ పడుతున్న నీకు చివరికి నిరాశే మిగులుతుందని ఆయన అన్నారు.మరోసారి కాంగ్రెస్ పార్టీ పట్ల అనుచిత వ్యాఖ్యలు చేస్తే తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు.

# ఉరి వేసుకొని యువకుడు ఆత్మహత్య

**మంచిర్యాల ప్రతినిధి జనవరి 30 (నినాదం న్యూస్)**
బెల్లంపల్లి మండలం తాల్లగురిజాల పోలిస్టేషన్ పరిధిలోని మాలగురిజాల గ్రామానికి చెందిన జాడి జగదీష్(27)అనే యువకుడు మంగళవారం ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడినట్లు ఎస్సై గోపతి సురేష్ తెలిపారు.మృతుడు గత 4సంవత్సరాలుగా మతి స్థిమితం కోల్పోయి ఇంటి వద్దనే ఉంటు ఊళ్ళో పిచ్చివాడిలా తిరుగుతుండేవాడని ఈ క్రమంలో 29న అర్ధరాత్రి ఎవరు లేని సమయంలో తన ఇంటి వెనకాల వేప చెట్టుకు తన ఇంట్లోని లుంగీతో ఉరి వేసుకుని చనిపోయాడని ఆయన తెలిపారు.మృతుడు గతంలో కూడా పలుమార్లు ఉరి వేసుకొని ఆత్మహత్యకు ప్రయత్నించాడని ఎస్సై వివరించారు.



# ఎమ్మెల్యే ప్రేం సాగర్ రావుతోనే నియోజకవర్గ అభివృద్ధి..

**మంచిర్యాల ప్రతినిధి**
**జనవరి 30 (నినాదం న్యూస్)**



మంచిర్యాల మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు ఎన్నికల్లో ఓడిపోవడంతో మతి భ్రమించినట్లు కాంగ్రెస్ పై అనవసరమైన ఆరోపణలు చేస్తున్నారని కాంగ్రెస్ నాయకులు విమర్శించారు.మంగళవారం మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేం సాగర్ రావు నివాసంలో మంచిర్యాల,నస్పూర్ మున్సిపాలిటీ ల చైర్మన్ అభ్యర్థులు డాక్టర్ రావుల ఉప్పలయ్య,వేణు లు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. 20 సంవత్సరాలు ఎమ్మెల్యేగా ఉన్నా మంచిర్యాలను ఏ మాత్రం అభివృద్ధి చేయలేని దివాకర్ రావు ప్రేం సాగర్ రావు పై విమర్శలు చేయడం సిగ్గుచేటని అన్నారు.ఆయనపై అసత్య ఆరోపణలు చేస్తున్నాడని గమనించి ఎన్నికల్లో చిత్తుగా ఓడించి ప్రజలు ప్రేం సాగర్ రావు కు ఎమ్మెల్యే పదవి పట్టం కట్టారని తెలిపారు.కాంగ్రెస్ పార్టీ నిధులు రాకుండా అడ్డుకుంటుందని దివాకర్ రావు చేస్తున్న ఆరోపణలు విడ్డూరంగా ఉన్నాయని వారు ఎద్దేవా చేశారు.ఎమ్మెల్యేగా నీ హయాంలో నువ్వు ఏమి చేశావని వారు ప్రశ్నించారు.తమ ఎమ్మెల్యే ఒక విజన్ ఉన్న నాయకుడని మంచిర్యాల నియోజకవర్గాన్ని ఒక పురోగతిలోకి ఎలా తీసుకువెళ్ళాలో భవిష్యత్ ప్రణాళికను రూపొందించుకుని ఆయన ముందుకు సాగుతున్నారని అన్నారు.తమ ఎమ్మెల్యే పై అసత్య ఆరోపణలు చేసే పద్ధతి మార్చుకోకపోతే ఆయన హయాంలో చేసిన అవినీతి,అక్రమాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి తగిన రీతిలో బుద్ధి చెబుతామని వారు హెచ్చరించారు.ఓపిక ఉంటే మంచిర్యాల అభివృద్ధి ఎలా చేయాలో సలహాలు ఇవ్వాలని లేకుంటే నోరుమూసుకుని ఇంట్లో కూర్చోవాలని వారు హితవు పలికారు.ప్రతిపక్షంలో ఉన్న సమయంలో తమ ఎమ్మెల్యే అభివృద్ధి విషయంలో అనేక సలహాలు ఇచ్చారని వారు గుర్తుచేశారు.మాతా శిశు కేంద్రం,ఐబి లో ఇంటిగ్రేటెడ్ మార్కెట్ భవన నిర్మాణాలు వద్దని ఎంత మొత్తుకున్నా దివాకర్ రావు అక్కడ భవనాలు నిర్మించి ప్రజాధనం దుర్వినియోగం చేసారని ధ్వజమెత్తారు.ప్రేం సాగర్ రావు ప్రజాహిత కార్యక్రమాలకు చేసే సూచనలను తప్పకుండా పరిగణలోకి తీసుకుంటారని వారు స్పష్టం చేశారు.అభివృద్ధి పనులు ఆగిపోయాయని దివాకర్ రావు గగ్గోలు పెట్టడం హాస్యాస్పదంగా ఉందన్నారు.ఆయనకు వచ్చే కమీషన్లు,ట్రాన్స్ఫర్లలో వచ్చే ఆదాయం ఆగిపోయాయి తప్ప ఎక్కడా అభివృద్ధి నిలిచిపోలేదని అన్నారు.నస్పూర్ మున్సిపల్ లో జరిగిన అవినీతి,అక్రమాలను తవ్వితీసి చట్టపరమైన చర్యలకు ఉపక్రమిస్తామని అన్నారు.అవినీతిలో దివాకర్ రావు,ఆయన తనయుడు విజిత్ రావు,ఇతర నేతల వాటాల లెక్కలు తీస్తామని తెలిపారు.కలెక్టర్ కార్యాలయం సమీపంలో రహదారి ఏర్పాటు కోసం రియల్టర్ దగ్గర ఎంత కమీషన్ నొక్కారో అది కక్కిస్తామని అన్నారు.అభివృద్ధి,సంక్షేమం విషయంలో ప్రేమసాగర్ రావు పై ప్రజల్లో విశ్వాసం ఉందనే విషయాన్ని గ్రహించాలని వారు హితవు పలికారు.ఈ సమావేశంలో పలువురు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ కార్యాలయంలో మహాత్మా గాంధీ వర్ధంతి

**మంచిర్యాల ప్రతినిధి జనవరి 30 (నినాదం న్యూస్):** బెల్లంపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బెల్లంపల్లి శాసనసభ్యులు గడ్డం వినోద్ ఆదేశాల మేరకు మహాత్మాగాంధీ 76వ వర్ధంతి వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతు ప్రతిఒక్కరు శాంతికి మారు పేరైన గాంధీజీ అడుగుజాడల్లో నడవాలని సూచించారు.దేశాభివృద్ధికి ఆయన ఆశయాలను కొనసాగించడానికి కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు మల్లయ్య,మాజీ మున్సిపల్ చైర్మన్ సూరిబాబు,టిపిసిసి ప్రచార కమిటీ జాయింట్ కన్వీనర్ స్వామి,జిల్లా జనరల్ సెక్రెటరి జయరాం యాదవ్,మాజీ పట్టణ అధ్యక్షుడు కంకటి శ్రీనివాస్,యువజన కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.




## ఆయుస్మాన్ ఆరోగ్య మందిరం సబ్ సెంటర్ ప్రారంభం

**సిర్పూర్, జనవరి 30(నినాదం న్యూస్):** సిర్పూర్ నియోజకవర్గం చింతలమానేపల్లి మండల కేంద్రంలో మంగళవారం జాతీయ ఆరోగ్య మిషన్ కింద రూ.20 లక్షల అంచనాతో నిర్మించిన ఆయుష్మాన్ ఆరోగ్య మందిరం సబ్ సెంటర్ ను సిర్పూర్ శాసన సభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు సబ్ సెంటర్ ను విరివిగా ఉపయోగించుకోవాలని, కేంద్ర ప్రభుత్వం తరపున డాక్టర్లు మరియు వైద్య సిబ్బందిని నియమిస్తామని హామీ ఇచ్చారు.



ఈ సబ్ సెంటర్లలో ఉచిత వైద్య పరీక్షలు మరియు మందులు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ ఇంఛార్జి చైర్మన్ కోనేరు కృష్ణ, భాజపా జిల్లా ప్రధాన కార్యదర్శి ధోనీ శ్రీశైలం, డీఈ నర్సింహారావు, సందీప్ రెడ్డి, డిప్యూటీ డీ ఎం అండ్ హెచ్ ఓ సీతారాం, ఎంపిపి దుబ్బుల నానయ్య, జెడ్పీటీసీ దుబ్బుల శ్రీదేవి , మాజీ జెడ్పీటీసీ ఎల్ములే మల్లయ్య, డా. అజీముద్దీన్, మండల అధ్యక్షులు తిరుపతి గౌడ్, సర్పంచ్ లు సుశీల్ మండల్, ఎంపిటిసి చాప్లే సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచులకు ఘన సన్మానం



**సిర్పూర్, జనవరి 30(నినాదం న్యూస్):** సిర్పూర్ నియోజకవర్గం కోటాల మండలం పరిషత్ కార్యాలయంలో మంగళవారం ఎంపీపీ విశ్వనాథ్ ఆధ్వర్యంలో సర్పంచులను ఘనంగా సన్మానించారు. జనవరి 31 తో సర్పంచుల పదవీకాలం ముగిస్తుండడంతో ఇంతకాలం ఆయా గ్రామ పంచాయతీలలో సేవలందించినందుకు వారిని ఎంపీపీ విశ్వనాథ్, జెడ్పిటిసి సభ్యురాలు డోంగ్రి అనూష, ఎంపీడీవో నస్రుల్లా ఖాన్, కార్యదర్శులు శాలులతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు,మండల పరిషత్, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



## భూ కబ్జాలను కట్టడి చేయాలని తహసీల్దార్‌కు వినతి

**భీమదేవరపల్లి జనవరి 30 (నినాదం న్యూస్):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం లోని ముల్కనూర్ బీసీ కాలనీలో గత కొంతకాలంగా భూ కబ్జాలు చేసి అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారని కాలనీవాసులు భీమదేవరపల్లి తహశీల్దార్ కు ఫిర్యాదు చేశారు. గత కొన్ని రోజులుగా యదేచ్ఛగా భూమి కబ్జా చేసి అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారు. ఇదే విషయమై గతంలో కూడా ఫిర్యాదు చేసిన కబ్జాలు యదేచ్ఛగా కొనసాగుతున్నాయని తెలిపారు. కబ్జాదారులపై చర్యలు తీసుకొని అక్రమ నిర్మాణాలను తొలగించి కాలనీవాసులకు న్యాయం చేయవలసిందిగా కాలనీ వాసులు కోరుకుంటున్నారు. ఫిర్యాదు చేసిన వారిలో మాదుగుల సరిత, వంగ అభిలాష, వంగ మంజుల, కాసగోని లలిత, బైరి మాధవి, బొల్లంపల్లి రామ లీల, జక్కుల మమత, దాసరి సంధ్య, మాదుగుల కోమల, మాదుగుల స్వరూప, ఎండి ఫర్జానా, మాదుగుల కమల, రత్నం భీమరాజు, కర్ణ కంటి సహదేవ్, బండారి రాజేశ్వరి, మోర జయలక్ష్మి, మాదుగుల ప్రమీల తదితరులు ఉన్నారు.

# దివ్యాంగురాలిపై లైంగిక వేధింపులు..!

● చర్యలు తీసుకోకుండా కాలయాపన

**భీమదేవరపల్లి జనవరి 30 (నినాదం న్యూస్):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ దివ్యాంగురాలిపై లైంగిక వేధింపుల ఘటన వెలుగు చూసింది. వంగర పోలీస్ స్టేషన్ పరిధిలోని రత్నగిరి గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తులు గాంధీనగర్ గ్రామానికి చెందిన మరో వ్యక్తి వేధింపులకు పాల్పడ్డట్లు సమాచారం. సోమవారం దివ్యంగురాలు లైంగిక వేధింపులపై పోలీసులకు ఫిర్యాదు చేసిన కేసు నమోదు చేయకుండా కాలయాపన చేస్తున్నట్లు తెలుస్తోంది. నిందితులు బాధితురాలి ఇంటి వద్దకు వెళ్లి తలుపు తట్టడం, ఫోన్లో అసభ్యకరంగా ప్రవర్తించారు. కాగా ముగ్గురు నిందితులను పోలీస్ స్టేషన్ కి పిలిపించి విచారించినట్లు సమాచారం.బాధితురాలి గ్రామం నుండి కొంత మంది పెద్దమనుషులు కేసును ఉపసంహరించుకోవాలని ఒత్తిడి చేయడంతో దిక్కుతోచని సదరు దివ్యాంగురాలు భయాందోళనకు గురై కేసు ఉపసంహరణకు సిద్ధమయింది.

## వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి ఎస్సై



**బోథ్, జనవరి30 (నినాదం న్యూస్ ):** ప్రతి ఒక్క వాహనదారుడు ట్రాఫిక్ నిభందనలు పాటించాలని ఎస్సై నరేష్ అన్నారు. ఇచ్చోడా మండల కేంద్రంలో మంగళవారం ప్రయివేట్ వాహనాల యాజమాన్యలతో మాట్లాడారు. ప్రజలకు, పాదాచారులకు, వివిధ కూడళ్లలో ఇష్టరీతినా వాహనాలు నిలిపి ఇబ్బందిగా మారుతొందని అన్నారు. ప్రమాదాలు సంభవించకుండా తప్ప సరిగా నిభందనలు పాటించాలన్నారు. ప్రతి వాహనాలు నడిపించే వారు డ్రవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలి అన్నారు. మైనర్ లు వాహనాలు నడపకుండాచుదాలన్నారు. ఈ కార్యక్రమం లో ప్రవైట్ వాహనా డ్రైవర్ లు ఉన్నారు.